


# మినీకథావీధి

**'ఊరుకున్నంత ఉత్తమం, బోడిగుండంత భోగం' లేద న్నారు.**



## గుండుకథ

ఎవరన్నారోగాని మహా గొప్పగా అన్నారు. నిజంగా ఈ సామెత నిజమో కాదోగాని నాకు గుండుమీద గురి కుదిరింది. దరిమిలా తిరుపతి వెళ్ళినపుడు ఏడుకొండల వాడికి మొక్కిచ్చాను. ఇచ్చాక అనిపించింది, ఇంకేదన్నా మొక్కుకోవాల్సిందని. అంతవరకు భోగం అనుకున్నది, గుండు చేయించుకున్నాక ప్రారంభ మయ్యాయి కష్టాలు.

ముందుగా వేన్నీళ్ళు గుండుమీద పడేటప్పటికి గుండు చుర్రుమంది. ఒకటే మంట. ఇదేం భోగంరా భగవంతుడా అనుకున్నాను. ఆనక ఒళ్ళు తుడుచుకుని అద్దంలో చూసుకుని కెవ్వన కేకేసి మూర్ఛపోయాను. ఆ తర్వాత లేచేటప్పటికి ఎదురుగా మా ఆవిడ కాటేజ్ వరండాలో నిశ్చింతగా చందమామ చదువుకుంటోంది. "పోదురూ బడాయి, గుండు చూసి అంత జడుసుకోవాలా?" అని వెమ్మదిగా దగ్గరికొచ్చి గుండు మీద ఒక్కటిచ్చింది - "ఎంతముద్దుగావుందో గుండు" అంటూ. నాకేం చెయ్యాలో అర్ధంకాలేదు. గుక్కపెట్టి ఏడవాలనిపించింది. "ఇంకా ఎన్నిసార్లు ఇలా ముద్దొస్తుంది!?" అని అడిగాను. "ఏమో! ఊసుపోనప్పుడల్లా గుండుతో ఆడుకుంటా"నంది. "ఓరి నాయనోయ్! నేనేం చెయ్యన్రోయ్" అని గుండు బాదుకున్నాను.

ఆ తర్వాత కాటేజ్ బయట చాలా గుళ్ళు కలిశాయి. అక్కడినుంచి దర్శనానికి వెళ్ళాం! చెప్పలేనన్ని గుళ్ళు. తెల్లగుళ్ళు. ఎర్రగుళ్ళు. పచ్చగుళ్ళు. ఈస్ట్‌మన్ కలర్ గుళ్ళు చూస్తూ నా గుండు సంగతి మర్చిపోయాను.

నా అసలు కష్టాలు రాజమండ్రి వచ్చాక మొదలయ్యాయి. రాజమండ్రి మా అత్తారి ఊరు. రిక్షాదిగి చాలా మామూలుగా ఇంట్లోకి వెళ్తుంటే మా మరదలు ఎదురొచ్చి "ఏయ్! ఎవరు నువ్వు?" అని ఓ గసురు గసిరింది. ఒక నిమిషం ఆగి "నేను మరదలా!" అన్నాను. వెనక మా ఆవిడ వచ్చింది. అంతే. మా మరదలు కిందపడి దొర్లి దొర్లి నవ్వడం మొదలెట్టింది. నిజం చెప్పొద్దూ నా ప్రాణం చచ్చిపోయింది. గుండు చేయించుకున్నంత మాత్రానికే ఇలా నన్ను అవమానించాలా అనిపించింది. "నీ పరీక్ష గుండైపోను" అని శపించాను మనసులో. "బావా అచ్చు బౌద్ధ భిక్షువులా వున్నావు. కాషాయ బట్టలు కట్టుకోవూ?" అని ముచ్చటపడింది.

"గొప్ప జోకేగాని తిరుపతి మొక్కు అలా అనకూడదు" అన్నాను.

"వస్తే వచ్చావుగాని భలే బైంకి వచ్చావు బావా! సాయంత్రం నా పుట్టినరోజు పార్టీకి నా ఫ్రెండ్స్ వస్తారు. నీ గుండు చూసి వాళ్ళంతా భలే సంతోషిస్తార్లే" అంది ఏదో రవివర్మ బొమ్మచూసి సంతోషించినట్లు.

నా వంటిమీద తేళ్ళు, జెర్రులు పాకినట్లయింది. ఎక్కడికి పారిపోవాలి భగవంతుడా అనుకున్నాను. సరిగ్గా పార్టీ టైంకి బయటపడ్డాను. ఎందుకైనా మంచిది, ఇంటికి ఆలస్యంగా వెళదాం అని ఖాళీగా వున్న సినిమాహాలు చూసి జొరబడ్డాను. సరిగ్గా ఇంటర్‌వెల్‌కి ఐదు నిమిషాల ముందు నా గుండుమీద పిడుగు పడినట్లయింది. కళ్ళు బైర్లు కమ్మినయ్! "ఓరి సుబ్బిగా! సినిమాకి వచ్చావా!?" అన్న డైలాగు వినిపించింది. అప్పుడర్థమయింది. నన్నెవడో కొట్టాడని. నన్ను చూసి పొరపాటున వాడి స్నేహితుడను కొన్నాడని తర్వాత వాడు సారీచెప్పి వెళ్ళి దూరంగా కూర్చున్నాడు. వీడెవడో పందెం కాసి నా గుండుని బాదబాది వుంటాడుకాని, పొరపాటుమాత్రం కాదు అన్న అనుమానం నాకొచ్చింది. ఇలా ఇంకా వీడెన్ని సార్లు కొడతాడో అని సినిమా హాలునుంచి బయటపడ్డాను.

అప్పుడే ఇంటికి వెళ్దామా అంటే మా మరదలు, వాళ్ళ బెటాలియన్ గుర్తొచ్చారు. సినిమాహాల్లో కూర్చుందామంటే పందెంగాడు గుర్తొచ్చాడు. అలా రోడ్డు మీద తిరిగి సెకండ్‌షోకి వెళ్దాం అని నిశ్చయించుకుని మెయిన్‌రోడ్‌లోకి వచ్చాను. ఒక టోపీలవాడు వెంటపడ్డాడు. వద్దురా అంటే వినడు. "అసహ్యంగా గుండుతో ఎలా తిరుగుతారు సార్" అన్నాడు. ఎక్కడలేని చావొచ్చింది ఈ గుండుతో అని వాపోయి సెకండ్ షో సినిమాకెళ్ళి హాల్లో కూర్చున్నాను. ఆట మొదలెట్టిన అరగంటకి వెనకనించి వేరుసెనక్కాయలు గుండుపు ముద్దెట్టుకోటం మొదలెట్టాయి. వెనక్కి తిరిగి చూద్దునుకదా. మా మరదలు తన పటాలంతో అదే సినిమా కొచ్చింది.

-ఇందిరా రమణి

---

**విహారు కేంప్‌కి వెళ్ళిన ఈ రెండు రోజులు చాలా తీవ్రంగా ఆలోచించాను.**




మీరు చెప్పినదానికి కాంప్రమైజ్ కాలేకపోతున్నాను. కావడం నావల్ల కాదని దృఢంగా చెబుతున్నాను. ఒకానొక పరిస్థితికి బానిస నయిపోయాను అన్నారు. అది మీ బలహీనత. మీతో యికపై కలల వుండలే నన్నది నా బలహీనత. నా బసి

హీనతకు నేను బానిసనై పోతున్నాను. ఎన్ని విధాలా నా మనసుకు నచ్చచెప్పుకోవాలనుకున్నా, ఏ విధంగా మీరు చేసిన తప్పును మరిచి సమర్థించుకోవాలనుకున్నా దానికి నా మనసు యేంతమాత్రం అంగీకరించడంలేదు. మనసా వాచా మిమ్మల్నే నా భర్తగా, నా సర్వస్వంగా నమ్ముకున్నాను. కాని నా భర్త యింత నటకుడని, స్త్రీలోలుడని కలలోకూడా అనుకోలేదు. కలలో కూడా తలచనిది నా కళ్ళెదుట ఇది వచ్చి నిజం అని మీ యిరువురు తీయించుకున్న ఫొటో. వ్రాసుకుంటున్న ప్రేమలేఖలు నన్ను సవాల్ చేస్తుంటే ఆ సవాల్‌ను ఎదుర్కొని, మనసుని చంపుకుని బ్రతికే శక్తి నాకు లేదు.

ఎప్పటికీ ఇలాంటి పొరపాటు జీవితంలో చెయ్యనని అన్నారు. కాని చేసిన పొరపాటే జీవితాంతం వెంటాడుతుంది. ఇకపై మీరు ఏ తప్పులూ చెయ్యకపోయినా గతంలో చేసిన తప్పు ఒప్పుగా మారదు. నేనంటే ఎంతో ప్రేమని మాటలతో నన్ను మురిపించారు. మీరు నన్ను పాల సముద్రంలో ముంచుతున్నారనుకున్నాను గాని, తీరా చూస్తే మీ మాటలు నన్ను సాగర అధఃపాతాళానికి తోస్తున్నాయని తెలియదు. మీ ప్రేమంతా నిజమని, మీ మాటలన్నీ సత్యమని మీ హృదయమంతా నేనేనని భ్రమించాను. భ్రమ తొలగింది. నిజం మిగిలింది.

నేనంటే మీకు ప్రాణం అన్నారు. నన్ను విడిచి మనలేనన్నారు. కాని సారధి గారూ! భార్యమీద నిజమైన ప్రేమ ఉన్న ఏ మగవాడయినాసరే పరాయి స్త్రీ మీద చెయ్యి వెయ్యలేడు. పరాయి స్త్రీలను లాలించిన మీతో నేను మసలలేను. ఏ స్త్రీ అయినా దేనిలోనయినా వాటా యివ్వగలదుగాని, తన భర్త ప్రేమలో మాత్రం తనప్రాణం పోయినా వాటా యివ్వలేదు. ఇది జగమెరిగిన సత్యం.

నా బాధ మీకు ఎలా చెబితే అర్థం అవుతుందో తెలియదు. మీరు ఆడదానిగా పుట్టినా అర్థంచేసుకోగలరు లేదా మీలాగే నేనుకూడా తప్పటడుగువేస్తే అప్పుడయినా ఆ బాధ ఎంతటిదో గ్రహించగలరు. కాని ఆ రెండూ ఈ జన్మలో జరగని వి. మీ ప్రక్కన నా స్థానంలో మరొకరిని ఊహించలేను. ఊహిస్తూ మీ ఎదుట నిలవలేను. శీలం అనేది ఆడదానికి యెంత ముఖ్యమో, మగవాడికికూడా అంతేముఖ్యం నా దృష్టిలో. కట్టుకున్న భార్య దగ్గర ఆ కట్టుకున్న ప్రతి పడతి దగ్గర కల్లబొల్లి ప్రేమ కబుర్లు చెప్పి అటు వాళ్ళను, యిటు యిల్లాలిని మాటలతో మోసంచేసే మీలాంటి మగవారంటే నాకు చాలా అసహ్యం. మీ సంగతి తెలియనంతకాలం మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమించాను. నేను ఎలాంటి మగవారినైతే యిష్టపడనో అలాటి మగవాడే నా మగడు అని తెలియక యింతకాలం మోసపోయాను. దానికి యిప్పటికి చాలా చింతిస్తున్నాను. ఈ జన్మలో నా విరిగిన మనసు అతకదు. మన బాబునికాదు యికపై నా బాబుని తీసికొని మీ నీడ పడని చోటుకి వెళ్ళిపోతున్నాను. నా కంఠంలో ప్రాణం వున్నంతవరకూ నా కొడుకును మీలాంటి పురుషుడుగా కాకుండా కాపాడుతాను. నాలాంటి మనసున్న ఏ స్త్రీ కయినా పెళ్ళి కాకపోయినా పరవాలేదుకాని, మీలాంటి డబల్‌గేమ్ ఆడే వరుణ్ణి మాత్రం యివ్వద్దని భగవంతుని ప్రార్థిస్తున్నాను." ఈ నిమిషంనుంచి మీకేమీకాని వసంత. కేంప్ నుంచి ప్రియురాలికి, తనకు పెళ్ళయిందని తెలిసి, ఆమెతో వెళ్ళగొట్టించుకొని వచ్చిన సారధి యింటిదగ్గర వుత్తరంతో రెంటికి చెడ్డ రేవడయ్యాడు.

—'రాధిక'

---

# మరదలితో హనీమూన్


వి.వి. సత్యనారాయణరావు



విజయ యధావిధిగా ఆఫీసుకు వెళ్ళి పనిలో మునిగిపోయింది.

వెళ్ళిన గంటకు పోస్టుమాన్ వచ్చి "రిజిష్టర్డ లెటరండి" అనడంతో బిత్తరపోయి "నాకు ఎవరు రిజిష్టర్డ్ లెటరు పంపుతారా" అన్న సందేహంతో "ఎక్కడ నుంచి" అని పోస్టుమన్‌ని అడిగింది. అడ్రసు చూపి "బెంగుళూరు" నుంచి

## మిమిక్రీ మిత్రులు



### ఎస్. ఎస్. వి. ప్రసాదు

శనపతి సత్యనారాయణ వర ప్రసాద్. జననం 1955 విజయవాడలో. వీరు సుమారు నాలుగు సంవత్సరాలనుంచి 'మిమిక్రీ' ప్రోగ్రాములు యిస్తూ వున్నారు. వీరు మొదట్లో ఘంటశాల మ్యూజికల్ అసోసియేషన్‌వారి కార్యక్రమాలలో 'మిమిక్రీ' ప్రదర్శనలు యిస్తూ వుండేవారు. దరిమిలా స్వతంత్రంగా విడి ప్రోగ్రాములు యిస్తున్నారు. వీరి గురువుగారైన ప్రొఫెసర్ M. M. రాయి (వెంట్రిలాక్విష్టు)గారిని ప్రదర్శన చూసినమీదట వీరికి వెంట్రిలాక్విజం, మిమిక్రీలమీద అభిలాష కలిగింది. వీరు చేసే itemsలో ముఖ్యమైనవి మాట్లాడే బొమ్మ (Talking doll). తుపాను. ట్రైను, జీపు, గుర్రపు డెక్కల శబ్దం, పోలీసు వేను వెంబడించుట, ప్రముఖ సినీ నటీనటుల అనుకరణ, పెదవులు కదపకుండా ట్రైన్‌సౌండ్సు, వీణ, షెహనాయి ధ్వనులు అనుకరిస్తారు. వీరు 'మిమిక్రీ' 'వెంట్రిలాక్విజం'లో మంచి కృషి సాగిస్తున్నారు. ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర కెమికల్ ఏజెన్సీస్‌లో సేల్సు రిప్రెజెంటెటివ్‌గా పని చేస్తున్నారు.

పరిచయకర్త

— నేరెళ్ళ లక్ష్మణరావు